నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రజలకు రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా తెలిపారు. మంగళవారం ఆయన రామసముద్రం మండలంలోని కేసి పల్లె సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు 9గంటలు విద్యుత్ సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సింగిల్ ఫేజ్ 24గంటలు ఇస్తున్నట్లు చెప్పారు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్ష మేరకు పని చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఈఈ గంగాధర్, తహసిల్దార్ అజారుద్దీన్, ఎంపీడీవో లతీఫ్, ఏఈ మస్తాన్, నాయకులు కృష్ణంరాజు యాదవ్, రాజశ్రీ, మెడికల్స్ పెద్దిరెడ్డి శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేష్ రెడ్డి, రూపేష్ రెడ్డి, డాక్టర్ శివ, మట్లవారిపల్లి కృష్ణమూర్తి, లోకనాథ రాజు, వెంకటా చలపతి పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 26 నవంబర్ 2025 | 8 పేజీలు

వైసిపి అధినేతకు ఘన స్వాగతం

- పులివెందులకు చేరిన జగన్

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్‌కు ఘనస్వాగతం లభించింది. మూడు రోజుల పాటు పర్యటన నిమిత్తం ఆయన మంగళవారం పులివెందుల చేరుకున్నారు. జగన్ పులివెందుల రాగానే వైసిపి అభిమానులు, నాయకులు స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన కార్యాలయంలో మంగళవారం రాత్రి 8గంటల వరకు ప్రజల కోసం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా దర్బార్ కు అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజా దర్బార్ కు విచ్చేసి జగన్మోహన్ రెడ్డితో పంచుకున్నారు. అలాగే బుధవారం పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లెకు వెళ్లి అక్కడ అరటి తోటలను పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. తర్వాత లింగాల మండలం మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఇటీవల మృతిచెందగా జగన్మోహన్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అలాగే వెల్పులలోని లింగాల రామలింగారెడ్డి అలియాస్ వెల్పుల రామ నివాసానికి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెళ్లనున్నారు. పులివెందులలో ఈ మూడు రోజులు జగన్ వివిధ కార్యక్రమాలకు బిజీ బిజీగా అటు ప్రజలకు అందుబాటులో ఇటు కార్యక్రమాలకు వెళ్తారని ఆ పార్టీ శ్రేణులు వెల్లడించారు.

జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ పర్యవేక్షకులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డిని నియమిస్తూ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా నియమించారు. ఈ పరిణామం నియోజకవర్గంలోని ఆ పార్టీకి చెందిన సుధీర్ రెడ్డి వర్గీయులను అయోమయానికి గురిచేసిందని చెప్పవచ్చు.

- విశాలాంధ్ర-ఎర్రగుంట్ల

వైకాపాలో ఆధిపత్య పోరు!

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, జమ్మలమడుగు అసెంబ్లీ టికెట్ ఎవరికి ఇచ్చినా వారి గెలుపు కోసం శ్రమిస్తానని డాక్టర్ సుధీర్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో నొక్కి వక్కాణించినప్పటికీ డాక్టర్ సుధీర్ రెడ్డి తాన సుదీర్ఘ ఉపన్యాసంలో పాత్రికేయుల ఎదుట నియోజకవర్గ ఇన్ చార్జి రామ సుబ్బారెడ్డి పేరును కూడా ప్రస్తావించక పోవడం చర్చ నియాంశంగా మారింది. ఏ కారణం చేతనో తొలి నుండి రామసుబ్బారెడ్డిని శత్రువు గానే డాక్టర్ సుధీర్ భావిస్తున్నారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు రామ సుబ్బారెడ్డి మాత్రం పార్టీ అధిష్టానం ఆదేశాలను అమలు చేస్తూ పార్టీ కార్యక్రమాలను అంకిత భావంతో జనం మధ్యకు తీసుకెళుతుండటాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రామసుబ్బారెడ్డి సొంత మండలమైన పెద్దముడియంలో వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డికి ఆధిక్యత లభించింది. అదే సమయంలో అభ్యర్థిగా ఉన్న సుధీర్ రెడ్డి సొంత మండలమైన ఎర్రగుంట్లలో వైసిపి వెనుకబడింది. ఈ ఉదంతాన్ని గుర్తు చేస్తూ రామ సుబ్బారెడ్డి అంకిత భావాన్ని పరిశీలకులు అభినందించడం గమనార్హం. రామసుబ్బారెడ్డి వైసీపీలో చేరిన నాటి నుండి ఎడ ముఖం, పెడ ముఖంగానే

..మిగతా 2లో

- శుభం కార్డు ఎప్పుడు?
- పిఆర్‌ను శత్రువు గానే భావిస్తున్న సుధీర్..
- ఇరువురి మధ్య ఏకాభిప్రాయం కరువు..
- అధినేత జగన్ సూచనలు డా.ఆచరించేనా?

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: బిటెక్ రవి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి ,పులివెందుల నియోజవర్గ ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సోమవారం నాడు ప్రతిష్టాత్మకంగా రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం హిమకుంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో ఏడాదికి సకుటున 15% వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న కుటుంబం ఈనెల 24 నుంచి డిసెంబర్ 3వరకు ఇంటింటా రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.

..మిగతా 2లో

మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి

- 96,000మందికి పైగా అవగాహన
- 25,000 శక్తి యాప్ రిజిస్ట్రేషన్లు
- ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నెంబర్ల
- పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ విశ్వనాథ్

విశాలాంధ్ర-కడప: వైఎస్ఆర్ జిల్లాలో మహిళల భద్రత, రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్‌శాఖ పనిచేస్తోందని ఎస్పీ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం జిల్లాలో మహిళలు, ప్రజలకు అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లతో కూడిన పోస్టర్లను జిల్లా ఎస్పీ స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ 'శక్తి' బృందాలు, ఉమెన్ హెల్ప్ డెస్కులు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 2025 సంవత్సరంలో మేము అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.

కౌన్సెలింగ్, సమస్యల పరిష్కారం: కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి కడప మహిళా పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము.

ఫిర్యాదుల పరిష్కారం: 2025లో (నవంబర్ 25 వరకు) 686 జనరల్ పిటిషన్లు రాగా, కౌన్సెలింగ్ ద్వారా 518కేసులను రాజీ కుదిర్చాం.

కౌన్సెలింగ్ సెషన్లు: ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 935కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించబడ్డాయి.

..మిగతా 2లో

'శక్తి' బృందాల ద్వారా విస్తృత అవగాహన

మహిళలు, విద్యార్థినులకు చట్టాలు, ఆత్మరక్షణపై అవగాహన కల్పించడానికి 'శక్తి' బృందాలు మార్చి 22, 2025 నుండి నవంబర్ 24, 2025 వరకు విస్తృతంగా పనిచేశాయి.

అవగాహన కార్యక్రమాలు: జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,110 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, వీటిలో 96,852 మంది పాల్గొన్నారు.

ఆత్మరక్షణ శిక్షణ: విద్యార్థినులలో మనో ధైర్యాన్ని నింపడానికి 157 సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నిర్వహించాం, దీని ద్వారా 13,306 మంది విద్యార్థినులు లబ్దిపొందారు.

కిడ్నీ రాకెట్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన కిడ్నీ రాకెట్ కేసులో మరో ఇద్దరిని మదనపల్లె పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి డిఎస్పి మహేంద్ర, సీఐ రాజారెడ్డిలు మంగళవారం మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె ఎస్బిఐ కాలనీ, గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్టబయలు కావడం తెలిసిందే. ఈ కేసులో విశాఖకు చెందిన యమున కిడ్నీని తీసి మరొకరికి అమర్చిన సంఘటనలో ఆపరేషన్ వికటించి యమున మృత్యువాత పడడంతో కిడ్నీ రాకెట్ దందా వెలుగు చూసింది. ఈ కేసులో ఇప్పటికే జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు సహా మరో ఐదుగురిని అరెస్టు చేశారు.

..మిగతా 2లో

కిడ్నీ రాకెట్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

తప్పించుకు తిరుగుతున్న బెంగుళూరు డాక్టర్‌కు సహకరించిన కడప ప్రకాష్ నగర్‌కు చెందిన ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు సుమన్, కొండయ్యలు నిందితులుగా ఉండడంతో వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తును మరింత లోతుగా చేస్తున్నట్లు డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు.

లింగ వివక్షతో ఎన్నో సమస్యలు: ఏపిఎం

విశాలాంధ్ర-మైలవరం: లింగ వివక్షతో సమాజంలో ఎన్నో సమస్యలు ఉత్పన్నమైతాయని స్త్రీలు, పురుషులు సమాన గౌరవం, హక్కులు, అవకాశాలను వున్నప్పుడు సమస్యలు రాకుండా వుంటాయని మండల వెలుగు శాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం మైలవరంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ జెండర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 23 వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా సమైక్య సభ్యులు, వెలుగు సీసీలు రెహానా, బాల కంబయ్య, అయ్యన్న, సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణంలోనే చిత్తూరు రోడ్ నందు గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శాశ్వత తాగునీటి బోర్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన మోటార్ బిగించి నీటిని విడుదల చేయడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల విద్యార్థులు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని పట్టణ ప్రజల కోరిక మేరకు నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చెప్పటడం జరుగుతుందన్నారు.

మద్యం మత్తులో వాహనం నడపొద్దు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణంలో శనివారం బంగ్లా సర్కిల్లో ఒక యువకు డు మద్యం మత్తులో ఆర్టీసీ బస్సును ఆపి వారిపై దౌర్జన్యం చేస్తున్నట్లు రాబట్టిన స మాచారం మేరకు, వెంటనే చర్యలు చేపట్టి వెం కట చలపతి స్పందించి ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి సరైన కౌన్సిలింగ్ ఇవ్వ డం జరిగింది. సదరు వ్యక్తి పాత రాయ చోటికి చెందిన ముదిర్ని కళ్యాణ్‌గా గుర్తించ దం ఐనది. సదరు వ్యక్తి సంబేపల్లి మండ లం నారాయణరెడ్డి గారి పల్లి వద్ద మద్యం మత్తులో రాయచోటికి రావుటకు బస్సులను ఆపగా బస్సులు ఆపకపోవడం వలన అత ను ఆటోలో రాయచోటికి చేరి మద్యం మ త్తులో బంగ్లా వద్ద మందు తాగి అల్లరి చే యడం జరిగినది సదరు వ్యక్తిపై కేసు న మోదు చేయడం జరిగింది చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి ఆయన అన్నారు.

వైకాపాలో ఆధిపత్య పోరు!

మొదటి పేజీ తరువాయి

డాక్టర్ సుధీర్ వ్యవహరించారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇది ఆ పార్టీ సామాన్య కార్యకర్తకు కూడా తెలుసు. ఇలాంటి నేపథ్యంలో రామసుబ్బారెడ్డి కి ఆ పార్టీ అధినేత నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. అయితే డాక్టర్ సుధీర్ ఏ మేరకు రామసుబ్బారెడ్డి తో కలిసి ప్రయాణం చేస్తారో నన్న మీమాంశ ఆ పార్టీ శ్రేణుల మెదళ్లను తొలి చేస్తోంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు మినహా మిగిలిన మండల పరిషత్తు, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులకు గుర్తులు ఉంటాయి. అధికార, విపక్ష పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ఖర్చు వంటి అంశాల్లో రామసుబ్బారెడ్డి, డాక్టర్ సుధీర్ మధ్య ఏకాభిప్రాయం సాధ్యమవుతుందా అనే అనుమానాలు ఆ పార్టీ శ్రేణుల్లోనే బలంగా ఉన్నాయి. ముఖ్యంగా తాము ఎవరి నాయకత్వంలో పని చేయాలో అర్థం గాక కొందరు కార్యకర్తలు బుర్రలు గోక్కుంటున్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి పరిస్థితి ప్రస్తుతానికి పైన విశ్లేషించినట్లుగా ఉంది. ముందుముందు ఎలా ఉంటుందో వేచి చూడాలి.

అదృశ్యమైన వ్యక్తి.. పోలీసుల ప్రయత్నం

విశాలాంధ్ర-మైలవరం: మైలవరం గ్రామానికి చెందిన సిద్ది హనుమంతరావు 1982లో అనంతపురం జిల్లాలో సైకిల్ దొంగతనాలు చేయడంతో కేసు నమోదు చేసి 1983వ సంవత్సరంలో దోసియర్ క్రిమినల్ షీట్ ఓపెన్ చేసి అనంతపురం జిల్లా నుంచి మైలవరం పోలీస్‌స్టేషన్‌కు పంపడం జరిగిందని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి మంగళవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. 1986వ సంవత్సరం నుండి సిద్ది హనుమంతరావు ఆచూకీ కోసం ప్రయత్నం చేస్తున్న తెలియలేదన్నారు. హనుమంతరావు తల్లిదండ్రులు నాగేంద్రమ్మ, సాంబశివరావు అన్న, చెల్లి అందరు కలిసి 1982సంవత్సరం వరకు మైలవరంలోని పిడబ్ల్యుడి క్వార్టర్స్ నందు నివాసం ఉన్నట్లు పేర్కొన్నారు. కావున ప్రజలకు ఎవరికైనా హనుమంత రావు ఆచూకీ తెలిస్తే మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ 9121100608 సెల్ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని కోరారు.

మండలం టిడిపి అధ్యక్షునిగా సురేందర్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం: మండల టిడిపి అధ్యక్షునిగా చిట్లూరుకు చెందిన గాలివీటి సురేందర్ రెడ్డి ఎంపికయ్యారు. మండల శాఖ అధ్యక్షుడు పదవి వచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయనకు మండల టిడిపి నాయకులు గాలివీటి సురేంద్ర రెడ్డికి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిని అంతమొందించండి

- మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి

విశాలాంధ్ర-బద్వేలు: ప్రజలలో అవగాహన కల్పించి ఫైలేరియా వ్యాధిని పూర్తిగా లేకుండా చేయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలం పుటాయిపల్లి ఫైలేరియా వ్యాధి పై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే జరిగింది. ఫైలేరియా వ్యాధిగ్రస్తులతో పరామర్శించి వైద్య పరంగా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు చేయడం జరిగింది. మలేరియా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ, వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే వెంటనే నయం చేయవచ్చు అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట్ల ,తడి ప్రదేశాలలో, బ్లీచింగ్, అప్లేట్, ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామన్నారు. ఆర్ఎంపీల వద్ద వైద్యం ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సూపర్వైజర్ వెంకటమ్మ, సిహెచ్ఓ సుస్మిత ,ల్యాబ్ టెక్నీషియన్ మహేంద్ర ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, రక్త పరీక్షలను చేయించుకున్నారు.

పశువైద్యశాల మౌలిక సదుపాయాలు కరువు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్ర పరిధిలోని పశు వైద్యశాలకు కనీసం వసతులు కూడా లేకపోవడం అక్కడ పనిచేసే సిబ్బందికి వసతులు లేకపోవడం అక్కడ ఇద్దరు మహిళలు పని చేస్తూ మరో కొంత మంది పురుషులు కూడా సహాయం సంచాలకులు ఏడి 14 సచివాలయంలో పనిచేస్తే సిబ్బంది పెట్టుకోవాలన్న ఎక్కువ శాతం మహిళలు ఉండడంతో అక్కడ వసతులు లేకపోవడం మహిళల సిబ్బందివారి అవస్థలు అంతా వింత కాదని కనీసం ఈ ప్రాథమిక పశు వైద్యశాలకు మౌలిక సదుపాయాలు లేవన్నారు. వాళ్ళు మండల ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించని అధికారులు ఈ ప్రాథమికంగా వైద్యశాలకు కాంపౌండ్ వాళ్ళు లేకపోవడం సరైన వసతులు లేకపోవడం సిబ్బంది అవస్థలు పడుతున్నారని ఎప్పటికైనా అధికారులు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టి పెట్టి ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని పలువురు ప్రజలు పశు సంవర్ధకశాఖ వైద్యశాల కోరుకుంటున్నారు.

మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి

ఉమెన్ హెల్ప్‌డెస్క్: ఏప్రిల్ నుండి అక్టోబర్ 2025 మధ్యకాలంలో, జిల్లాలోని ఉమెన్ హెల్ప్ డెస్క్‌లకు 2,083 ఫిర్యాదులు వచ్చాయి.

ప్రేమ వివాహ సంబంధిత సమస్యలు: మేజర్ల నుండి ప్రేమ, వివాహ సమస్యలకు సంబంధించి 124ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి.

సాంకేతిక భద్రత - శక్తి యాప్: ప్రతి మహిళ తమ ఫోన్‌లో 'శక్తి' యాప్‌ను కలిగి ఉండటం అత్యవసరం.

రిజిస్ట్రేషన్లు: ఇప్పటివరకు జిల్లాలో 25,494 మంది యాప్‌లో రిజిస్టర్ అయ్యారు.

స్పందన: 2025లో కంట్రోల్ రూమ్ ద్వారా 6,623 అలర్ట్/కాల్స్ (టెస్ట్ కాల్స్‌తో కలిపి) పర్యవేక్షించబడ్డాయి మరియు 166అత్యవసర కాల్స్‌కు తక్షణ సహాయం అందించాం.

మహిళలకు పోలీసుల భద్రతా సూచనలు:

శక్తి యాప్: ప్రతి మహిళ, విద్యార్థిని తప్పని సరిగా 'శక్తి' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆపద సమయంలో ఇది మీ లొకేషన్‌ను నేరుగా పోలీసులకు పంపుతుంది.

సైబర్ జాగ్రత్తలు: సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారాన్ని పంచుకోవద్దు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడకుండా ఫిర్యాదు చేయండి.

ప్రయాణ భద్రత: రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు, మీ లైవ్ లొకేషన్‌ను కుటుంబ సభ్యులతో షేర్ చేయండి.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి: ఈవ్ టీజింగ్, వేధింపులు లేదా గృహ హింస ఎదురైతే, వెంటనే దగ్గర్లోని ఉమెన్ హెల్ప్ డెస్క్ లేదా శక్తి బృందాన్ని సంప్రదించండి.

అత్యవసర నంబర్లు:

డయల్: 100 / 112

సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930

మహిళా భద్రత మా బాధ్యత. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరుచున్నాం.

గుండయ్య నాయుడుకి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిట్వేల్: చిట్వేల్ మండలం కె.కందులవారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కందుల గుండయ్య నాయుడు మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం గుండయ్యనాయుడు సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మరణం పట్ల తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ తరఫున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజుకుంట నరసింహ, మాదాసు నరసింహ, శివప్రసాద్ రాజు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగొల్ల రెడ్డయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అప్పకొండయ్య గారి పల్లి, దిన్నెపాడు, లక్కిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి ఇంటింటికి సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సంగం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, టిడిపి మైనార్టీ యువజన నాయకుడు షేక్ ఆరిఫ్, ఆసుపత్రి కమిటీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, దండే శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, ఖోర, పటాన్ సాదుల్లా, ముక్తార్ అహ్మద్, చీరల సుధాకర్ యాదవ్, బడుగు వాసుదేవుడు, నసిరుద్దీన్, ధర్మారెడ్డి, రవి ఆచారి, రామకృష్ణ, వెంకటేశు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: బిటెక్ రవి

మొదటి పేజీ తరువాయి

అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు రైతుల కోసం కుటుంబ ప్రభుత్వం రైతన్నకు ఏటా పెట్టుబడి సహాయంగా 20000 అందిస్తుంది ఇప్పటికే రెండు విడదలగా 14000 రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసిందన్నారు అన్నదాతలు ఆర్థికంగా వృద్ధి చెందాలంటే మారుతున్న కాలాన్ని కనుగొనంగా పంటలు సాగు చేపట్టడం వ్యవసాయ ఉత్పత్తులను ఉప ఉత్పత్తులుగా మార్చి విక్రయించాలన్నారు. వ్యవసాయంపైనే కాకుండా అనుబంధ రంగాలపై దృష్టి సాధించాలన్నారు ఆ దిశగా రైతులను చైతన్య చేయడానికి రైతన్న మీకోసం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , మార్కెట్ చైర్మన్ మైసూరా రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , డిహెచ్ఓ జి షరీఫ్ , సిఎస్ఎఫ్ ప్రవీణ్ పక్కృతి వ్యవసాయం, ఏపీ ఎపియంఐపి పిడి వెంకటేశ్వర రెడ్డి, అగ్రికల్చర్ ఎడి రామ్మోహన్ రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి , ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి మల్లేశ్వర్ రెడ్డి , ఏవో రామాంజుల్ రెడ్డి,సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పీజీ గోపాల్ రెడ్డి, గారు,పుప్పాల శ్రీధర్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటి పారుదల సంస్థ: కడప విభాగము

కార్యనిర్వహక ఇంజనీరు వారి కార్యాలయము

Tender Notice No: 08/EE/RIC/KDP/2025-26 తేది: 25.11.2025

షార్ట్ టెండర్ నోటీస్

వైఎస్ఆర్ కడప జిల్లా యందు 36.95లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 03 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ 29.11.2025 టెండర్ స్వీకరణకు చివరి తేదీ 09.12.2025 మ 3.30గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

కార్య నిర్వహక ఇంజనీర్

రసవత్తరంగా ఆటల పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. రెండో రోజు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల క్రీడలు, ఆటల పోటీలు ఉత్కంఠ పోరు తలపించాయి. వాలీబాల్, టేబుల్ టెన్నిస్ ఫైనల్ పోటీలో బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టు విజేతగా నిలిచింది, చెస్ ఫైనల్స్ పోటీలలో ఉదయగిరి వ్యవసాయ కళాశాల జట్టు విజయం సాధించింది. క్యారమ్స్ ఫైనల్స్ పోటీలో బాపట్ల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ పోటీలో నైరా వ్యవసాయ కళాశాల జట్టు విజయం సాధించింది. రెండవ రోజున బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్ సంబంధించి క్రీడా పోటీలు కొనసాగాయి. ఈ పోటీల సమన్వయాన్ని విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి.రామచంద్ర రావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, విశ్వవిద్యాలయ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు, ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరయ్యారు.

రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంపీకి ఆహ్వానం

విశాలాంధ్ర-పులివెందుల: ఈనెల 30న కడప ప్రెస్‌క్లబ్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఆహ్వానించారు. కడప ఉక్కు పరిశ్రమ, మెడికల్ విద్యను ప్రయివేట్ చేయడం, కడప బెంగళూరు రైల్వేలైన్‌పై చర్చ ఉంటుందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు యాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి కోరే ప్రతి ఒక్కరికి ఆహ్వానిస్తున్నామన్నారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం దశాబ్దకాలంగా నిర్మాణ దశలో ఆగిపోయిందని దాని నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తెచ్చేందుకు, సాధించుకొనేదుకు ఈ సమావేశం ఎంతో ముఖ్యమన్నారు. నాయకులు శివ, మల్లిఖార్జున పాల్గొన్నారు.

ఎర్రచందనం దొంగలకు శిక్ష ఖరారు..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులోని వ్యవసాయ తనిఖీ కేంద్రం వద్ద 21-9-2014న నలుగురు వ్యక్తుల ద్వారా స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలకు సంబంధించి ముద్దాయిలకు ఆరు నెలలు జైలు రూ.2వేల వంతున జరిమానా న్యాయస్థానం విధించినట్లు ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. ఆర్లగడ్డ పట్టణానికి చెందిన సంపంగి రఘురాం, చంద్రగిరి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన భూపాలం నాగరాజు అలాగే తిరుపతి అర్బన్ కుచెందిన పోలిశెట్టి చంద్రశేఖర్, కొర్లకుంట తారక రామిరెడ్డి 40కిలోల బరువు ఉన్న ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా అప్పటి స్థానిక ఎస్సై సంజీవరెడ్డి వీరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరికి కమలాపురం న్యాయ స్థానంలో 16-1-2017న ఆరు నెలల సాధారణ జైలు శిక్షతోపాటు రూ 2వేల వంతున జరిమానా విధించగా ముద్దాయిలు పైకోర్టును ఆశ్రయించడంజరిగిందన్నారు. మంగళవారం తిరుపతి రెడ్‌శాండల్ ప్రత్యేక న్యాయ స్థానం వీరికి కింది కోర్టు విధించిన శిక్షనే ఖరారు చేయడం జరిగిందని సీఐ వివరించారు. తిరుపతి కోర్టులో ప్రభుత్వం తరఫున పిపి అమర్ నారాయణ కేసును వాదించగా న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు ఖరారు చేశారని విశ్వనాథ్ తెలిపారు. కాగా ఈ కేసు విచారణ సమయంలో సాక్షులు, ముద్దాయిలను హాజరు పరచడం వంటి అంశాల్లో కృషి చేసిన సిఐ విశ్వనాథరెడ్డి, తిరుపతి కోర్టు లైసన్ అధికారి హెచ్‌సి సుబ్బయ్య, స్థానిక పిఎస్‌హెచ్‌జి -ఎం పుష్పరాజు తదితరులను ఉన్నతాధికారులు అభినందించారు.

పూలుకుంటలో 'రైతన్న మీకోసం'

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలుకుంట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి శివన్నారాయణ మాట్లాడుతూ రైతులు అవలంబించాల్సిన అయిదు కీలక సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ఎంపిక, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు పథకాలు గురించి రైతులకు వివరించారు. అనంతరం డీపీఎం మోహన్ సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. టీపీ నవంత్ బాబు, మండల వ్యవసాయ అధికారి గౌతమి, వ్యవసాయ శాఖ నుండి సాహెబ్ పీర్, ఆర్ఎస్‌కే అసిస్టెంట్ వినోద్, పలువురు సీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

దేవగుడి చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాయలసీమ నేపధ్యంలో ప్రజలను ఆకట్టుకునేలా తీసిన దేవగుడి చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి ఘన విజయాన్ని చేకూర్చాలని చిత్ర దర్శక, నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి, కథా నాయక, నాయికలు అభినవ్ సౌర్య, అనుశ్రీలు కోరారు. మంగళవారం కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి కడపజిల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన బెల్లం రామకృష్ణారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారన్నారు. ఎర్రగుంట్ల సమీపంలోని ఆర్టీపీపీలో ప్రాజెక్టు చీఫ్‌గా పనిచేసిన రామకృష్ణారెడ్డి సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు ఇక్కడి పరిస్థితులు అధ్యయనం చేసి సినిమాను తీశారన్నారు. రాయలసీమ నేపథ్యంలో దేవగుడి కటెంట్‌ను తీసుకుని ఇద్దరు స్నేహితుల మధ్య ఎమోషన్ డ్రామాగా సినిమా సాగుతుందన్నారు. డిసెంబరు 19న అభిమానుల మధ్యకు రాబోతున్న ఈ సినిమాలో హైదరాబాదుకు చెందిన అభినవ్ సౌర్య హీరోగా, బీమవరంకు చెందిన అనుశ్రీ హీరోయిన్‌గా పనిచేశారన్నారు. కొత్తగా సినీ రంగంలో అడుగుపెట్టిన వారికి ఆశీస్సులు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ సినిమాను చూసి ఆశీర్వదించి మరిన్ని ఉత్తమ చిత్రాలు వచ్చేందుకు తోడ్పాటు అందించాలని వారు కోరారు. శ్రీహరి డిగ్రీ కళాశాల యాజమాన్యం, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి: బిజెపి

విశాలాంధ్ర-పులివెందుల: రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి అనారోగ్య కారణంగా పరామర్శించేందుకు ఆయన మంగళవారం పులివెందులకు వచ్చారు. అనంతరం బిజెపి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి బలోపేతం చేసే దిశగా అన్ని పోలింగ్ బూత్ కమిటీలను త్వరలో పూర్తి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, లక్ష్మయ్య, తిరుపాల్ రెడ్డి, వాజ్పాయ్, విష్ణు యాదవ్, రాజశేఖర్, ఉపేంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పంచ సూత్రాలకన్నా.. గిట్టుబాటు ధర మిన్న: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్రాల కన్నా రైతులకు గిట్టుబాటు కల్పించడం మేలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల విషయంలో ఈ రెండు పార్టీలవి మాటలే తప్ప చేతలు లేవన్నారు. వైకాపా ప్రభుత్వం రైతులకు అరచేతిలో వైకుంఠం చూపించగా చంద్రబాబు ప్రభుత్వం అరచేతిలో కైలాసం చూపిస్తోందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రచార కార్యక్రమం తప్ప మరేమీ కాదన్నారు. నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, పోతిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్న కోట్ల నాగరాజు పాల్గొన్నారు.

వైసిపి గూటికి మాజీ కౌన్సిలర్ నాగరాజు

- సాదరంగా ఆహ్వానించిన ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణానికి చెందిన నాగరాజు ఎట్టకేలకు వైసిపి సొంత గూటికి చేరారు. టిడిపి నుంచి స్వచ్ఛందంగా పార్టీలో చేరిన నాగరాజును కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. గతంలో నాగరాజు వైసిపి నుంచి టిడిపిలో చేరిన విషయం విదితమే. కొంతకాలంగా ఆయన టిడిపికి దూరం ఉంటూ వచ్చారు. మరల మాజీ కౌన్సిలర్ నాగరాజు సొంతగూటికి వైసిపిలో మంగళవారం జగన్ కార్యాలయంలో అరుణాచల సమక్షంలో పార్టీలో చేరారు. నారాయణతో పాటు మన కుటుంబ సభ్యులు కూడా వైఎస్ఆర్సిపిలో చేరడం జరిగింది. నాగరాజు వైసిపి చేరడం పట్ల ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వైస్ మనోహర్ రెడ్డి, పట్టణ వైసిపి ఇన్‌చార్జి దుష్యంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లస్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయకండి

- ఎస్‌టియు రాష్ట ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయకండి అని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని వివి ఆర్ ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా ఇప్పటి ప్రభుత్వం కూడా తీరు మార్చు కోకుండా విద్యా శాఖ పాఠశాల విద్యా రంగంలో ప్రయోగలకు వేదికగా చేసిందని దాని ఫలితంగా నేడు ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతున్నారని కేవలం పాఠశాల నిర్వహణకు పరిమితం అయ్యేలా అధికారుల నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి బోధనేతర కార్యక్రమాలు ఉండవని చెప్పినప్పటికీ అమలు శూన్యమని ఆయన పేర్కొన్నారు. అకాడమిక్ సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు సంగమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, రాష్ట్ర నాయకులు సురేష్ బాబు, రమణారెడ్డి, బాలగంగి రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొత్తపల్లి శీను, ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

న్యూస్ రీల్

జాతీయ రగ్బీ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-సింహాద్రిపురం: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదంటూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుడు నిరూపించారు. ఎస్‌జిఎఫ్‌వై అండర్-19 రగ్బీ ఇంటర్ డిస్టిక్ విభాగంలో రగ్బీ జాతీయ పోటీలకు మండలంలోని స్థానిక వివేకానంద హై స్కూల్ విద్యార్థి ధనుష్ రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండ్ ఖాదర్ వలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ జాఫర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్సీ కమిషనర్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-కలికిరి: ఏపీ ఎస్సీ కమిషనర్‌ను కలికిరి మండల మాల మహానాడు అధ్యక్షుడు సతీష్, అన్నమయ్య జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షురాలు గీతాంజలి మంగళవారం విజయవాడలో ఆయన కార్యాలయంలో కలిశారు. ఏపీఎస్సీ కమిషనర్ కొత్తపల్లి శ్యాముల్ జవహర్‌ని కలిసి కలికిరి మండలములో దళితుల భూములపై భూకబ్జాదారులు చేస్తున్న మోసాలు గురించి విన్నవించారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట జిల్లా ఉపాధ్యక్షురాలు కాకి గీతాంజలి, మండల మాల మహానాడు అధ్యక్షుడు గుండా సతీష్, కాకి రత్నమ్మ, కాకి అంకయ్యలు ఉన్నారు.

శివాలయాన్ని సందర్శించిన ఎంపీ

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల- వేంపల్లి ప్రధాన రహదారిలోగల నందిపల్లె గ్రామ సమీపంలో నిర్మాణదశలో ఉన్న శివాలయాన్ని మంగళవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సందర్శించారు. అవినాష్‌రెడ్డిని శ్రీకాంత్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్మాణం వివరాలను ట్రస్టీ మారం శ్రీకాంత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ సులోచన, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అప్పులబాధతో అన్నదాత బలవన్మరణం

విశాలాంధ్ర-తొండూరు: అప్పులబాధతో అన్నదాత బలవన్మరణానికి పాల్పడిన సంఘటన కడప జిల్లా తొండూరు మండలం యాదవకుంట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. యాదవకుంటకు చెందిన వల్లపు చెన్నారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలం వివిధ పంట సాగు కోసం అప్పులు చేశాడు. ప్రకృతి వైపరీత్యాలు, మరో వైపు అనుకూలించని వాతావరణంతో సదరు రైతు చెన్నారెడ్డి పూర్తిగా నష్టపోయాడు. అప్పుల బాధ అధికమైంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన చెన్నారెడ్డి విషగుళికలను మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

సంక్షిప్త వార్తలు

సింగిల్ విండో అధ్యక్షుడుగా పిజి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలం సింగిల్ విండో అధ్యక్షుడిగా పీ.జీ. రాజగోపాల్ రెడ్డి ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల ప్రజలు నన్ను సింగిల్ విం డో అధ్యక్షుడిగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పైన కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత సొసైటీ అభివృద్ధి రైతుల సంక్షేమం సభ్యుల ప్రజల పారదర్శక వ్యవస్థను అమలు చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు మండల మీట్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: నేడు మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు జరగనున్నట్లు ఎంపీడీవో రెడ్డెయ్య పేర్కొన్నారు. ఈ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతారన్నారు. కాబట్టి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొనాలన్నారు.

మహిళల పట్ల వివక్షత వద్దు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మహిళల పట్ల వివక్షత వద్దని పురుషునితో సమానంగా చూడాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో జెండర్ క్యాంపియన్‌లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం మహిళలకు ఎన్నో రకాల పథకాలు అమలు చేస్తోందని ఆయన అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న, ఏఎస్ఐ మస్తాన్, ఏపీఎం నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: కష్టపడి చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ స్పెషలాఫీసర్ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివే సమయంలోనే భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. చెడు అలవాటులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆత్మవిశ్వాసంతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి ప్రయోజకుడు అయినప్పుడే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆ పాఠశాలకు పేరు వస్తుందన్నారు. 2025- 26 సంవత్సరంలో జరగబోవు పబ్లిక్ పరీక్షల్లో పదో తరగతి ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎంఈఓ-2 వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ వరాల రమేష్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు శివ శంకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి కమిటీల ప్రమాణస్వీకారోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: నియోజవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టిడిపి కమిటీల ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది. పార్టీలో నియమితులైన పలువురి చేత మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. అంకిత భావంతో పార్టీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకూ తగిన ప్రధాన్యత, గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

కుట్టుమిషన్లు పంపిణీ

మండల మహిళా సమైక్య ఆఫీస్‌లో శక్తి సాధన పథకం కింద పట్టణంలోని పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మహిళలందరినీ శక్తిసాధన పథకం కింద ప్రతి ఒక్కరిని లక్ష అధికారులు చేసి తీరుతామని తెలిపారు.

ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-సుండుపల్లె: రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన, పరీక్షలు నిర్వహించారు. వైద్యులు రూబీనా మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల యువత అవగాహనా కలిగి ఉండడంవలన హెచ్ఐవికి గురి కాకుండా చూసుకోవచ్చని. చికిత్స కన్నా నివారణ ముఖ్యమన్నారు. ఎంపీ హెచ్ఈయో వీరన్నారాయణ సాల్మహన్ అనిత లింక్ వర్కర్ ప్రసాద్, నాగరాణి, అనురాధ పాల్గొన్నారు.

కలెక్టర్ పేరుపై ఫేక్ వాట్సప్ ఖాతాను ప్రజలు నమ్మవద్దు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: నకిలీ నెంబర్‌తో జిల్లా కలెక్టర్ పేరు మీద వాట్సప్ ఖాతాను సృష్టించి మోసాలకు పాల్పడుతున్న వారిని ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కార్యాలయం వారు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరో తెలియని ఒకరు జిల్లా కలెక్టర్ వారి పేరుతో ఫేక్ వాట్సప్ ఖాతాను క్రియేట్ చేసినట్లు తమ కార్యాలయం దృష్టికి వచ్చిందన్నారు. ఆ ఖాతా జిల్లా కలెక్టర్ వారిది కాదని స్పష్టం చేస్తూ జిల్లా కలెక్టర్ వారి ఫోటోలు వాడి ఇతరులను మోసం చేసేందుకు ప్రయత్నించే వారి పై చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానస్పదంగా ఫేక్ఐడీతో మెసేజ్‌లు, రిక్వెస్ట్‌లు వస్తే ఆమోదించకూడదన్నారు. కలెక్టర్ వారి కేడర్, వారి పేరుతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఐడీలు సృష్టించి మెసేజ్‌లు చేస్తే స్పందించకూడదన్నారు. ఇలాంటి ఫేక్ హ్యాకర్‌లపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

పురుగుల మందు వినియోగం తగ్గించి వాడాలి

- జిల్లా వ్యవసాయ సంచాలకులు శివనారాయణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: పంటలో పురుగు మందుల అధిక వినియోగం తగ్గింపుగా వాడాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు శివనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మద్దిరేవుల గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ సంచాలకుల శివనారాయణ సందర్శించి, ఆయన పంట పొలాలను పరిశీలించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు చేశారు. రబీ సీజన్‌లో పంటల ఎంపిక, విత్తనాల నాణ్యత, రోగ నిరోధక రకాల వినియోగం, నేల ఆరోగ్య కార్డుల ఆధారంగా ఎరువుల వాడకం చేయాలన్నారు. నానో ఎరువుల ప్రయోజనాలు, స్ప్రే పద్ధతులుపై రైతులకు సూచించ్చాలన్నారు. నీటి నిర్వహణ, మైక్రో ఇరిగేషన్ ప్రాముఖ్యతతో పాటు పంటలలో సమగ్ర కీటక నిర్వహణ పద్ధతులపై అవగాహనా కల్పించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన శాసనబద్ధ కార్యక్రమాలు, రైతు భరోసా, పంట బీమా, వినియోగం, వ్యవసాయ యంత్రాల సబ్సిడీ పథకాలు వంటి విషయాలను రైతులకు వివరించారు. రైతులు పంటల నష్టం, ఎరువుల అందుబాటు, మార్కెట్ ధరలు మొదలైన సమస్యలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు వివిధ పంటలపై సాంకేతిక పరిజ్ఞానం కల్పిస్తూ పోషకాహార పంటల ప్రోత్సాహకంపై కూడా విశేషంగా తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ సేవలను మరింత బలోపేతం చేయడానికి, ప్రతి రైతుకు సకాలంలో సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మోహన్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి. రాజకుమారి, వీహెచ్‌ఏ మల్లికార్జున, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీడీవో

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాలు వారిగా ప్రభుత్వ భూమిని సర్వే రైతులు పంట వివరాలు సాగుపై రైతన్న కోసం అనే కార్యక్రమం ద్వారా అధికారులు గ్రామాలకి వెళ్లి రైతు యొక్క వివరాలను సేకరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే చౌదరి వారి పల్లె, పలుగురోళ్లపల్లె, గోడ్లవీడు , కొత్తపల్లి గ్రామాలలో అధికారులతో కలిసి పర్యటించారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రైతన్న కోసం అని కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దీని వల్ల రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది అని ప్రస్తుతం పంట సాగు భూమి వివరాలు నీటిపారుకం పై కూడా అనేక సమస్యలు అధికారుల ద్వారా పరిష్కరించుకోవచ్చని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పంచాయతీలో ప్రజా సమస్యలు పరిశుద్ధ పనులు శానిటేషన్ స్వయంగా పరిశీలన చేశారు. వీరి వెంట జిల్లా బిపి ఆర్ సి రిసోర్స్ పర్సన్ అమోస్, పశు సంవర్ధక శాఖ ఏడి వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్, ఏఈ వెంకటేష్ మండల వ్యవసాయ శాఖ, అధికారి ప్రవీణ్ పంచాయతీరాజ్ శాఖ ,ఏఈ మురళి మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంధకారం తొలగించి వెలుగు నింపిన ముక్కా ఫౌండేషన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కంటి చూపు కల్పించిన గొప్ప దార్శనిక ముక్కా ఫౌండేషన్ వారికి రుణపడి ఉన్నామని కంటి చూపు పొందిన వారు భావోద్వేగంతో పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్, నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి బస్సు వద్దకు వెళ్లి కంటి ఆపరేషన్ చేయించుకుని వచ్చిన వారిని పలకరించడంతో వారిలో సంతోషం ఉప్పొంగింది. 23న ఆదివారం హెచ్ఎంఎం హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించి 150 మందికి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించారు. వారిని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150మందిని ప్రత్యేక బస్సులో తిరుపతిలోని అరవింద్ ఐ ఆసుపత్రికి తరలించి అక్కడ ఆపరేషన్‌లు పూర్తి చేసి మంగళవారం తిరుపతి నుండి ప్రత్యేక బస్సులో సురక్షితంగా కోడూరుకు తీసుకువచ్చారు. నాయకులు సింగమాల విశ్వనాధ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోం: తిరుమలేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవిరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవిరెడ్డి పైన వైసిపి నగర అధ్యక్షుడు అంజాద్ బాషా అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. కడపలో వైసిపి నాయకుల ప్రెస్‌స్టేషన్ చూస్తుంటే అధికారం కోల్పోవడంతో అక్రమ సంపాదన లేకపోవడంతో మతిభ్రమించి ఆకలి కేకలు వేస్తూ టిడిపి పార్టీపై నిందారోపణలు చేస్తే సహించబోమన్నారు. ఉనికి కోసం ప్రభుత్వం పైన గాని, ఎమ్మెల్యేపైన గాని లేనిపోని నిందారోపణలు చేస్తూ ఏక వచనంతో సంబోధిస్తూ వాగుతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చిన్న బాబు, కొమ్మలపాటి చక్రి, బిల్లా నవీన్, భరత్, అమృత్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కమిషనర్‌కి వినతి

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపాలెం దళితవాడకు మంచినీటి డ్రైనేజీ సౌకర్యాలను కల్పించాలని సిపిఐ మద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణం మంచినీటి సౌకర్యం వీధిలైట్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు కోరారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, పట్టణ నాయకులు మునిరత్నం, రమణ, శంకర్, ప్రహల్లాద పాల్గొన్నారు.

చెరువులను నింపమంటే పేదల నివాస గృహాలు ముంచుతారా.!

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డ మాను వీరశేఖర్

విశాలాంధ్ర-బద్వేల్: బద్వేలు ఆర్టీవో చంద్రమోహన్ పేదలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, పేదల ప్రాణాలతో చెలగాటం దుర్మార్గమైన చర్య అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ పేర్కొన్నారు మంగళవారం భాకరాపేట సమీపంలో తెలుగు గంగ కాలువను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వీర శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బద్వేలు నియోజకవర్గంలోని చెరువులన్నింటిని కూడా తెలుగు గంగా నీళ్లతో నింపమని ఆదేశించడం రైతుకు శ్రేయస్కరమైన విషయం. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ విషయాన్ని సాదరంగా స్వాగతిస్తున్నది. అయితే బద్వేలు నియోజకవర్గంలో ముఖ్యంగా బద్వేలు పట్టణంలో అధికారుల తీరు అందుకు భిన్నంగా ఉండడం విస్మయానికి గురి చేస్తున్నది. ఎందుకంటే కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, చెరువు తట్టు పోరంబోకులు కబ్జాకు గురై కబ్జాదారుల కబంధహస్తాలలో భూమి ఉంటే వారిని పల్లెత్తు మాట కూడా అనలేని ధైర్యం లేని అధికారులు పేదల నివాసాలపై కక్ష సాధింపు చేసే విధంగా ప్రవర్తించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి దాపురించిందన్నారు. కొన్ని కొన్ని చెరువులకు సంబంధించినటువంటి విషయంలో విపరీతమైన ప్రేమను వలకపోస్తూ కింది చెరువులకు నీళ్లు పోవాల్సిన విషయం కూడా మరిచిపోయి ఈ అధికారే కాలువలు తొవ్వి మట్టి తోలించి బూడిపించి కంప వేసి అలుగు పారనీయకుండా కింది చెరువులకు నీళ్లు పోకుండా మరి బోయినపల్లి ఆ ఒక్క చెరువునే కాపాడడం ఆ ఒక్క చెరువునే నింపడం వెనుక ఉన్నటువంటి ఆంతర్యం ఏమిటో అర్థం కాదు అయ్యా ఆర్డీవో గారు తెలుగు గంగా నీళ్ళు వస్తాయని తెలిసి ఈ ప్రాంతంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా చెరువుల స్థితిగతులను అంచనా వేయకుండా అవగాహన లేకుండా నీటిని వృధా చేయడం క్షమించరాని నేరం రెండవది ప్రతి ఎకరాకి నీరు అందించేటువంటి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా అన్ని చెరువులను నింపాల్సినటువంటి అవసరం ఉన్నది అవసరమైతే కాలువలు తీయించి ఎగువ ప్రాంతాల నుండి దిగువ ప్రాంతాలకు నీటిని పంపించి నీరు వృధా కాకుండా స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది. ఆర్డీవో గారు ఉద్దేశపూర్వకంగా బలవంతులకు కొమ్ము కాస్తూ పేదలపై కక్ష సాధింపు చర్యలు చేస్తే పెద్ద ఎత్తున ఆర్డీవో గారి పైన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా సహాయ కార్యదర్శులు నాగదాసరి ఇమ్మానుయేలు , పివి రమణ, కార్యవర్గ సభ్యులు, నాగరాజు నాయకులు సుబ్బారెడ్డి వెంకటేశు సుధాకర్ హరి ప్రసాదు రత్నం పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు శ్రీశాంత్ కుమార్ ఎంపిక

విశాలాంధ్ర - లింగాల : కడప జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 22 నుంచి 24 వరకు పులివెందుల పట్టణం లోని గవర్నమెంట్ సత్రం ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహించిన 69వ రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో కడప జిల్లా బాలురు, బాలికలు అద్భుత ప్రతిభ కనబరుస్తూ విజేతలుగా నిలిచారు. జిల్లా జట్టు విజయానికి పార్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న శ్రీశాంత్ కుమార్ కీలక పాత్ర పోషించాడు. తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన అతడు, టోర్నమెంట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా నిలిచి, 2026 జనవరి 17 నుండి 20 వరకు న్యూఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేలా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల పీడీ విక్టర్, శ్రీశాంత్ కుమార్ ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జున్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది కూడా శ్రీశాంత్ కుమార్‌ను, పీడీ విక్టర్‌ను శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - ముద్దనూరు : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఘనంగా క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు..రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్ సెమీ క్రిస్మస్ ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్ర మంలో సంఘస్తులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడమే జెండర్ క్యాంపైన్ ఉద్దేశ్యం: డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై వివక్ష, హింస, అసమానతలను తొలగించి లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, మహిళల హక్కుల పరిరక్షణ, సామాజిక సవాళ్ళను అధిగమించడమే..జెండర్ క్యాంపైన్ ప్రధాన ఉద్దేశ్యం అని డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 2025-26 జెండర్ కాంపెయిన్‌లో భాగంగా మంగళవారం ఉదయం జాతీయ స్థాయిలో కేంద్ర వ్యవసాయ, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ జెండర్ కాంపెయిన్ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ డి.బ్లాకు లోని డీఆర్డీఏ సమావేశ మందిరం నుండి డిఆర్డీఏ అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్డీఏ పీడి మాట్లాడుతూ లింగ వివక్ష నిర్మూలన, లింగ సమానత్వం, మహిళలకు సమాన హక్కులు- సమాన అవకాశాలు, మహిళా నాయకత్వం - దేశ ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అంశాలపై ముఖ్యంగా మహిళలు, బాలికలతో పాటు సమాజం మొత్తానికి అవగాహన కల్పించేందుకు 25నుండి 23 వివిధ రకాలుగా క్యాంపైన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది నవంబర్ 25న "అన్ని మహిళలు, బాలికలపై డిజిటల్ హింసను అంతం చేయడానికి ఐక్యం" అనే శక్తివంతమైన ప్రపంచ థీమ్ కింద ప్రపంచ మహిళలపై హింస నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నందున, దేశం ఆన్‌లైన్ రెండింటిలోనూ లింగ ఆధారిత హింసను ఎదుర్కోవడానికి తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందన్నారు. మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటర్లు, మహిళా హెల్ప్ డెస్కులు మరియు అత్యవసర హెల్ప్‌లైన్‌ల విస్తరిస్తున్న నెట్‌వర్క్

ద్వారా, భారతీయ న్యాయ సంహిత చట్టాలు, సంస్కరణలు, వేగవంతమైన న్యాయాన్ని నిర్ధారిస్తోందన్నారు. ఈ సమగ్ర ప్రయత్నాలు ఆఫ్‌లైన్, ప్రతి స్త్రీ, బాలిక గౌరవం, స్వేచ్ఛసమాన అవకాశాలతో జీవించగల సురక్షితమైన, మరింత సమగ్ర వాతావరణాన్ని నిర్మించడానికి దోహదపడుతాయన్నారు. నగరంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్ నుండి జిల్లాలోని స్వయం సహాయక సంఘ మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటరీ సంస్థలు,అనుసంధాన శాఖల ఉద్యోగులు కలిపి సుమారు 200 మందితో మహావీర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడ మానవ హారంగా ఏర్పడి అందరితో జెండర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ర్యాలీ కలెక్టర్ వారి కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా పీడి కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడి రమాదేవి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, డిఆర్డీఏ ఎపిడి ప్రసాద్, పోలీసు, మహిళా ప్రొటెక్షన్ ఫోర్స్,మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములు గండి క్షేత్రానికి పాదయాత్ర

విశాలాంధ్ర-ముద్దనూరు : స్థానిక అయ్యప్ప స్వామి మఠం నుండి గండి క్షేత్రం ఆంజనేయ స్వామి దేవస్థానం కు అయ్యప్ప స్వాములు మంగళవారం నాయీబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు గురప్ప ఆధ్వర్యంలో కాలినడకన గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శ్రీనివాసులు, చింతాటి సుధీర్,పవన్ కుమార్ రెడ్డి, పురుషోత్తం, లక్ష్మి నారాయణ,సాంబ శివా రెడ్డి,నారాయణ స్వామి,అంజి, రాంబాబు, అశోక్,భక్తులు పాల్గొన్నారు.

రైతులు డిమాండ్ ఆధారిత పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

విశాలాంధ్ర - లింగాల : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం మంగళవారం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాల ద్వారా రాష్ట్ర జిఎస్‌డిపిలో 35శాతం వాటా సాధించి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 308 కోట్లకు తీసుకెళ్లి, ప్రజల తలసరి ఆదాయాన్ని 55 లక్షలకు పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. అదేవిధంగా వ్యవసాయ రంగాల్లో సగటున ప్రతి సంవత్సరం 10% వృద్ధి సాధించడమే రాష్ట్ర లక్ష్యమని తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా పంటల మార్పిడి అవసరమన్నారు, రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలకు మళ్లీ పెరుగుతున్న డిమాండ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకొని, వాటికి అనుగుణంగా పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న కాలంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, మద్దతు ధర, ప్రాసెసింగ్ పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టబోతుందని వెల్లడించారు.

రైతులకు ఉచిత మినికిట్ల పంపిణీ

ఈ కార్యక్రమంలో ఇప్పట్ల రైతు సేవ కేంద్రంలో వేరుశనగ సాగు రైతులకు ఉచిత మినీ మినికిట్లు ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ఎన్జీవో ప్రతినిధి అంకిరెడ్డి ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్‌కుమార్ రెడ్డి, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం : డీసీసీబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



విశాలాంధ్ర-అట్లూరు : రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా.. మీకోసం" పేరుతో సోమవారం నుంచి డిసెంబర్ 2 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాటాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బిందు సేద్యంపై 100% రాయితీ పథకాన్ని పునరుద్ధరించా మని తెలిపారు. తాజాగా రైతన్నల కోసం కిసాన్ డ్రోన్ సేవలు కూడా తీసుకొచ్చామని డీసీసీబీ చైర్మన్ చెప్పారు. ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నా మని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.14 వేలు బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు.

చిట్వేలలో ఘనంగా 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -చిట్వేల్ : 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లచే 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దుర్గరాజు మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి అలవాడతాయన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్సిసి దినోత్సవ వేడుకలలో భాగంగా "చెత్త బుట్టలను సరైన రీతిలో ఉపయోగించడం ఎలా" అనే అంశంపై సెమినార్ నిర్వహించామన్నారు.

అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఏపీఎస్ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఏఐటీ యూసీ అను బంధమైన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ముత్యాలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బాజీ, జనరల్ సెక్రటరీ టి. గంగాంజనేయులు ఎన్నిక య్యారు. రాష్ట్ర సలహాదారుడుగా గజపతి,వైస్ ప్రెసి డెంట్‌గా పి.సుధీర్ కుమార్, జి.మహివర్మ, బి.కుమార్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి.ప్రసాద్ కుమార్, సెక్రటరీగా పి.మధుసూదన్ రావు, శేఖరు, వై రాజు.పబ్లిక్ సెక్రటరీగా ఏ.అశోక. ఆర్గనైజేషన్ సెక్రటరీగా అర్జున్, కోశాధికారి దాసరి కిరణ్ ఎన్నికయ్యారు. ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి జీవీ.నర్సయ్య, ఏఐటీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి భాధ్యత :డిఎల్ పిఓ మస్తాన్ వల్లీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్ని చట్టాలు వచ్చినా సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా సమాజం కొత్త ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నా నేటికీ కొన్ని చోట్ల బాల్య వివాహాలు జరగడం సరి కాదని, వాటి నిర్మూలన ప్రతి ఒక్కరి భాధ్యత అని రాజంపేట డివిజన్ పంచాయితీ అధికారి మస్తాన్ వల్లీ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వెలుగు కార్యాలయంలో ఎపిఎం పందేటి వసుంధర అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాల్య వివాహాల నిషేధ చట్టం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన మహిళలకు,21 సంవత్సరం నిండిన యువకులకు వివాహం చేయాలన్నారు. అపరిపక్వత వయస్సులో వివాహం చేయడం వలన ఎన్నో అనర్థాలు ఎదురౌతాయన్నారు. రెవిన్యూ,పోలీసులు, ఐసిడిఎస్,ఎంపిడిఓలు, మహిళా సంఘాలు బాల్య వివాహాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మద్యం, గంజాయి,సిగిరెట్ తదితర అసాంఘిక అలవాటులు ఉన్న యువకులకు అమ్మాయిలను ఇచ్చి వివాహలు చేయరాదన్నారు.ఎంపిడిఓ ఆర్ నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2006 లో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాయన్నారు.ఎపిఎం పందేటి వసుంధర మాట్లాడుతూ అందరం సమిష్టి కృషితో బాల్యవివాహాలను అరికట్టి మన మండలాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి,హౌసింగ్ ఎఇ ఇంఛార్జి డిఇ కె మురళీకృష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ హరితమ్మ, మండల సమాఖ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను తీర్చిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ చమర్తి

విశాలాంధ్ర -కడప : రాజంపేట పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ 21వ వార్డులో బోర్ వెల్ వేయించి తద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తాగునీటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.నీటి వృథాపై కూడా ప్రజలకు అవ గాహన కల్పించాలని కూడా ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ హరి ప్రసాద్, గుగ్గిళ్ల చంద్రమౌళి,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య,కౌన్సిలర్ తుపాకుల అశోక్, గుణకల చిన్న,తోట నవీన్ కుమార్, సంగరాజు నరసింహారాజు,కోనేటి రమణ, కుంచపు వెంకటస్వామి, భాను నందు,హరిచరణ్, విద్యుత్ నగర్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుమ్మసముద్రం పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ సందడి

విశాలాంధ్ర-బి.కొత్తకోట : మండలం గుమ్మసముద్రం పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం సినిమా షూటింగ్ సందడి జరుగుతుంది .తెలుగులో తెరకెక్కుతున్న కన్న కొత్త చిత్రానికి సంబంధించి ప్రధాన సన్నివేశాలను ఈ ప్రాంతంలోని ప్రకృతి సోయగాల్లో చిత్రీకరిస్తున్నారు. చెరువుల అందాలు,పచ్చని పంటచేలు, కొండల నడుమ ఉన్న గ్రామీణ వాతావరణం చిత్రబృందాన్ని ఆకట్టుకుంది. చిత్రీకరణను చూసేందుకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ప్రాంతంలో సందడి నెలకొంది. నటీనటులను చూసేందుకు యువత ప్రత్యేక ఉత్సాహం చూపిస్తున్నారు. షూటింగ్ జరుగుతున్న చోట పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫిల్మ్ యూనిట్ సభ్యులు మాట్లా డుతూ"గుమ్మసముద్రం ప్రాంతం సహజ సౌందర్యంతో ఎంతో అందంగా ఉంది. ఇక్కడ షూటింగ్ చాలా సౌకర్యంగా జరుగుతోందని తెలిపారు.

మదనపల్లె జిల్లా ప్రకటించడంపై సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వం మదనపల్లె జిల్లా ప్రకటించి నందు కు టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్ ఆధ్వర్యంలో మంగళ వారం టౌన్ బ్యాంక్ సర్కిల్‌లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానం చైర్మన్ గంగారపు నవీన్ కుమార్ చౌదరి గారు మరియు టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు రాటకొండ సోమశేఖర్, శ్రీరామ రవికాంత్, నాదెళ్ల శివ, ముక్తియార్ ఖాన్ ,పసుపు రవి మదనపల్లి బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు షంషీర్ ,సంగం హరి, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, తాళ్లగిరి ,శ్రీరామ వినోద్ కుమార్ ,కొత్తపల్లి రామ్మూర్తి, శంకర, బోర్ వెల్ నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని వారికి ఈనెల 30 వరకు అవకాశం

విశాలాంధ్ర-గుర్రంకొండ : పి యమ్ ఏ వై ఆవాస్ యోజన ఇంటి స్థలం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఇంటి స్థలం లేని వారికి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వం పక్కా గృహాలకు ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని గుర్రంకొండ మండల హౌసింగ్ ఏఈ సర్వే చేస్తున్నట్టు సయ్యద్ భాష తెలియజేశారు. అలాగే ఇల్లు నిర్మించేందుకు ఇంటి స్థలం లేని వారు కూడా సచివాలయం లో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ,బ్యాంక్ అకౌంట్ , తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

ఈ నెల 27న ఎంపీ మిథున్ రెడ్డి మదనపల్లికి రాక

వైసీపీ నియోజక వర్గ సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర- నిమ్మనపల్లి: రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఈనెల 27వ తేదీ గురువారం మదనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని మదనపల్లి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. మంగళవారం మదనపల్లె పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రజల నుంచి ఎంపీ వినతుల స్వీకరణ కార్యక్రమం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మదనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మనుజా కిరణ్ రెడ్డి, మండల ఎంపీపీ వెలుగు చంద్రా రెడ్డమ్మ, మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు టౌన్ కన్వీనర్ జింక వెంకటాచలపతి, రామసముద్రం మండల కన్వీనర్ కేశవ రెడ్డి, యువజన నాయకులు హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేద్దాం : ఎమ్మెల్యే షాజహాన్ బాష

విశాలాంధ్ర- మదనపల్లె : లింగ వివక్ష పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి బాలికలపై సదాభిప్రాయాన్ని పెంపొందించి, లింగవివక్ష నిర్మూలనకు కృషి చేసేందుకు మహిళా సమఖ్యా గ్రూప్ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మదనపల్లె మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో మండల ఎపిఎం కిషోర్ ఖాన్ అధ్యక్షతన లింగ వివక్ష నిర్మూలన దినోత్సవం పై సమావేశం జరిగింది. మ్మెల్యే షాజహాన్ భాష, డిఆర్డిఎ పిడి నాగేశ్వరరావు, డిపిఎం ధర్మ రాజు, సిడిపిఓ నాగవేణి, సూపర్వైజర్ శ్వేత, కళా వతి, రామ సముద్రం ఏపిఎం శివ, నిమ్మనపల్లి ఏపీఎం మురళి, వివో లీడర్లు హాజరయ్యారు. ఈ

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా స్వ గ్రూపు సభ్యులు రుణాలు తీసుకోవడంతో పాటు, బాధ్యతగా తిరిగి చెల్లించాలన్నారు. అవసరాల కోసం బ్యాంకుల్లో రుణము తీసుకోవాలంటే అనేక షరతులకు లోబడి రుణం పొందాల్సి ఉంటుందని, అయితే మహిళలకు ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రుణాలు అందిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకుని, మహిళా సంఘాలు బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. స్థలాలు ఇళ్లు లేని వారు దరఖాస్తు పెట్టుకుంటే అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పీడీ నాగేశ్వరరావు మాట్లాడుతూ మదనపల్లె లో లింగ వివక్ష దినోత్సవం పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, అన్ని ప్రభుత్వ శాఖల తో కలిసి ప్రజల్లో అవగాహన ర్యాలీని నిర్వహించామన్నారు. ఇప్పటికీ సమాజంలో లింగ వివక్షత ఉండడంతో మహిళలు, బాలికలు వివక్షకు గురవుతున్న సందర్భాలు నిత్యం జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మహిళా సమఖ్యా సభ్యులు పాల్గొన్నారు.

32 ఏళ్లుగా పోర్డ్ సంస్థ నిర్విరామ సేవలు

సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె : 32 ఏళ్లుగా సమాజ సేవలో పోర్డ్ సంస్థ సేవలు అందిస్తూ తమదైన గుర్తింపును సొంతం చేసుకుంది. మంగళవారం సంస్థ కార్యాలయం నందు డైరెక్టర్ జల్లా లలితమ్మ జన్మదిన వేడుకలు సంస్థ కుటుంబ సభ్యులతో కలిసి నిరాడంబరంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టగా సంస్థ సిబ్బంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జల్లా లలితమ్మ మాట్లాడుతూ పోర్డ్ సంస్థ సిబ్బంది, దాతలు, అధికారులు సహాయ, సహకారాలతో లక్ష్యాలు చేరుకొని, పురోభివృద్ధి సాదిస్తున్నామన్నారు. గడచిన 32 ఏళ్లుగా దళితులు ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, మహిళల ఆర్థిక స్వావలంబన,మహిళల్లో చైతన్యం తీసుకు రావటం,బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన, నిర్బంధ విద్యా హక్కుచట్టం అమలుతో పాటు అనేక కార్యక్రమాలపై పోర్డ్ సంస్థ ముందుకు సాగుతోందని వివరించారు. ఆధునిక పోకడలతో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పులు, వ్యవసాయంలో పెరిగిపోతున్న క్రిమిసంహారక మందుల వినియోగం, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతాంగంలో చైతన్యాన్ని తీసుకువచ్చి అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన అలాగే తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్టు సంస్థ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నిర్మల, కో-ఆర్డినేటర్ సుభాషిణి, మండల కో-ఆర్డినేటర్లు ఎ.నరసింహులు, ఎం.నరసింహులు, సంస్థ కోశాధికారి హేమంత్ కుమార్, సిబ్బంది అల్తాఫ్, జయలక్ష్మి, జలజాక్షి, స్వర్ణ, భువనేశ్వరి, అనిత, రెడ్డమ్మ, శైలజ, రమణ, శివన్నలు పాల్గొన్నారు.

మిట్స్ లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ బేసెడ్ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ "పై పరిశోధన

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మీనాక్షి ఎలక్ట్రిక్ వాహనాల "ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ బేసెడ్ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ " అనే అంశంపై చేసిన పరిశోధనకు ప్రతిష్టాత్మకమైన ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజిన్ లో ప్రచురించబడినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ ఎ.వి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు వేగంగా విస్తరిస్తున్న నేప థ్యంలో, విభిన్న బ్యాటరీ సెల్స్‌తో కూడిన బ్యాటరీ ప్యాక్లను సమర్థవంతంగా నిర్వహించడం అత్యంత కీలకమన్నారు. ఒకే బ్యాటరీ ప్యాక్‌లో కలపడం వల్ల బ్యాటరీ పనితీరు తగ్గిపోవడం, విద్యుత్ వినియోగ సామర్థ్యం తగ్గడం, భద్రతా సమస్యలు ఉత్పత్తి కావడం వంటి ప్రమాదాలు ఉన్నాయన్నారు. ఈ పరిశోధనలో బ్యాటరీ స్టేట్ ఆఫ్ హెల్త్ ను అంచనా వేయ డానికి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత మోడల్‌ను ప్రతిపాదించడం ద్వారా బ్యాటరీ వోల్టేజ్, కరెంట్, ఫాస్ట్ ఛార్జింగ్, బ్యాటరీ భద్రత, వారంటీ, వాడిన బ్యాటరీల రీయూజ్ వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ పరిశోధనకు సహాయ సహకారాలు అందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు విద్యార్థిని మీనాక్షిలను యూనివర్సిటీ ఛాన్సలర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ ఛాన్సలర్ సి. యువరాజ్, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

పార్వతీ పరమేశ్వర ఆలయం జీర్ణోద్ధారణ

విశాలాంధ్ర-నిమ్మనపల్లి: మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన పార్వతీ పరమేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం లో జీర్ణోద్ధారణ వేడుకలు నిర్వహించారు. మంగళవారం ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. రామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న పూజ కార్యక్రమాలకు ప్రధాన అర్చకులు సునీల్ శర్మ, ఆనంద శర్మ, కిరణ్ కుమార్ శర్మ, మోహన్ శర్మ,మధుసూదన్ శర్మ, శేఖర్ స్వామిల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుండి వేద పారాయణం, ప్రాతఃకాల పూజలు, దీక్ష హెూమం, మహాన్యాస పూర్వక ఏకాదశ వార యంత్రాభి షేకం, మహాస్నపనము, గ్రామోత్సవము, వేద స్వస్తి, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగము జరిగాయి. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. వేడుకలకు మదనపల్లి డిఎస్పి ఎస్. మహేంద్ర రాగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రామ సమైక్య వార్షిక మహాసభ

విశాలాంధ్ర- సింహాద్రిపురం : స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళ వారం మండల సమైక్య వార్షిక మహాసభ సమావేశం అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించామని ఏపీఎం మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు ప్రతి స్వయం సహాయక సంఘం కృషిచేయాలని డ్వాక్రా సంఘ సభ్యులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా రుణాలు అందించాలని కోరారు. గ్రామ సమైక్య సామాజిక పెట్టుబడి నిధి రుణాలను 9 శాతం వడ్డీకి మంజూరు చేయాలని సూచించారు. మహిళలు,హింసాత్మక ఘటనలు బాలికలపైన అఘాయిత్యాల జరుగ కుండా గ్రామ సంఘం డ్వాక్రా సంఘాలు, క్రియాశీలకంగా

పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మహిళల జీవ నోపాదులకు లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం 20000 ఆదాయం వచ్చే విధంగా తయారు చేయాలన్నారు. అనంతరం వార్షిక కార్యచరణ మండల సమైక్య కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు అధ్యక్షురాలుగా శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు నరసమ్మ, కార్యదర్శి హైమావతి,ఉప కార్యదర్శి హరిత, కోశాధికారి శ్వేత ఈ కార్యక్రమంలో ఏపీఎం మంజునాథ్ రెడ్డి, వివోలు సీసీలు అకౌంటెంట్లు వివోఏలు పాల్గొన్నారు.

బీపీఎస్ పథకంపై అవగాహన :కమిషనర్ కే.ప్రమీల

విశాలాంధ్ర-మదనపల్లె : బీపీఎస్ పథక నియమ, నిబంధనలపై అవగాహన కలిగిఉండాలని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో జీఓ నెంబర్ 225కు సంబంధించి కమీషనర్ ఆధ్వర్యంలో మంగళ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైసెన్సెడ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్టీపీలు), వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా బిల్డింగ్ పీనలైజేషన్ పథకం (బీపీఎస్) రూల్స్, రెగ్యులరైజేషన్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా కౌన్సిల్ హాల్ నందు వార్డు శానిటేషన్ సెక్రటరీలు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రీలకు కెపాసిటీ బిల్డింగ్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వార్డు శానిటేషన్ సెక్రటరీలు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రీలకు శ్రీనివాస్, రమాదేవి (ట్రైనీ) వారిచే సీబీ అండ్ హెచ్.డి ట్రైనింగ్ క్లాసులు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ పట్టణంలో గృహ నిర్మాణాలకు బిపిఎస్ స్కీమ్ ఎంతో ముఖ్యమైనదని,దీనిపై పట్టణ ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

మదనపల్లి జిల్లా, పీలేరు రెవిన్యూ డివిజన్‌గా ప్రకటన

అంబరాన్ని అంటిన కూటమి శ్రేణుల సంబరాలు.
ఫలించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కృషిపై ప్రశంసలు

విశాలాంధ్ర-పీలేరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మదనపల్లి జిల్లాతో పాటు పీలేరు రెవెన్యూ డివిజన్ చేస్తారని సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చినందుకు కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బాణ సంచాలు పేల్చి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో మదనపల్లి, పీలేరు, పుంగనూరు తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలకు అనుకూలంగా ఇచ్చిన హామీలు నెరవేర్చారని అన్నారు. మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మదనపల్లి, తంబళ్లపల్లి, పుంగునూరు, పీలేరు నియోజకవర్గాల్లో ఎన్నో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పలుసార్లు విన్నవించడంతోపాటు అసెంబ్లీలో సైతం తన బాణిని వినిపిం చారన్నారు. అహర్నిశలు ఆయన చేసిన కృషి ఫలించిందని,పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలే పరమాదిగా పని చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు కూటమి శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులను ఆకట్టుకుంటున్న పకృతి అందాలు

విశాలాంధ్ర- బి.కొత్తకోట: మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన హార్సిలీ హిల్స్లో పకృతి అందాలు పర్యాటకులను ఎంతో కనువిప్పు చేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో హిల్స్ లో కుంటలు పొంగి అడవి గుండా జలజల పారుతున్నాయి. రోడ్డుకిరువైపులా భారీ వృక్షాలు పకృతి పందిరి వేసినట్లుగా ఉన్నా యి. వాహనదారులు పకృతి పం దిరిని చూచి ఆస్వాది స్తున్నారు..

నేడు ఎంపీ మిథున్ రెడ్డి పీలేరు రాక

విశాలాంధ్ర-పీలేరు: బుధవారం పీలేరుకు యువ నాయ కుడు,అందరి వాడు, మనస్సున్న మా రాజు ఎంపీ. మిథున్ రెడ్డి పీలేరు కు విచేయనున్నారు. కడప రోడ్డులోని అయన మిత్రుడు బోడెద్దుల మదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు వైసీపీ ముఖ్య నాయకులు తెలిపారు.

ముక్తియార్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కూటమి ప్రభుత్వం ప్రొద్దుటూరు నియోజకవర్గంకు సంబంధించినమైనారిటీ నాయకుడు వి. యస్. ముక్తియార్ పార్టీకి చేసిన సేవను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిఏపీ స్టేట్ షేక్/షీక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు వీయస్ ముక్తియార్‌ను 25వ వార్డు ఇంచార్జ షేక్ ఖాదర్ వలి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ముక్తియార్ ఇలాంటి పదవులు ఎన్నో పొందాలని ఆకాంక్షించారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాం గుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆరోహి జన్మదినం సందర్భంగా మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ లో 30 మంది దివ్యాంగులకు, వృద్ధుల కుటుంబాలకు నిత్యావసర సరు కులు పంపిణీ చేశారు. ఆరోహి జన్మదినం సందర్భంగా వారి అమ్మ లక్ష్మీ పావని కుటుంబ సభ్యులు సహకారంతో దివ్యాంగులకు, వృద్ధులకు నిత్యవసరాల సరుకులు అందించడం జరిగింది. షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆరోహి పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగుల, వృద్ధుల మధ్యలో జరుపుకోవడం చాలా ఆనంద కరంగా ఉందని, జి.లక్ష్మీ పావని మంచి మనసుతో ఆలోచించి దివ్యంగులకు 30 మంది నిత్యవసార సరుకులను దివ్యాంగులకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు నీకు నిండు నూరేళ్లు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రుడు, వెంకట సుబ్బయ్య, హనుమంతు, ఆసిఫ్, సావిత్రి, కృష్ణవేణి, అంజలి, నారాయణ, అల్తాఫ్ దివ్యాంగులు పాల్గొన్నారు.

మదనపల్లె హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన

విశాలాంధ్ర-నిమ్మనపల్లి: మదనపల్లె హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డా. రమేష్ నాథ్ లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ నిపుణులు రత్న శేఖర్ విద్యా ర్థులకు సిపిఆర్ పై ప్రథమ చికిత్స వంటి విషయాలపై క్లుప్తంగా వివరించారు. గుండె ఆగిన సమయంలో సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎంతోమంది సిపిఆర్ పై అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. ప్రభాకర్, అధ్యాపకులు లక్ష్మి నారాయణ, కృష్ణప్ప, జయచంద్ర రెడ్డి, రేష్మ,అల్తాఫ్ భాను,నిర్మాలమ్మ, నోము లమ్మ, హెల్పింగ్ మైండ్స్ ములకలచెరువు ఇంచార్జ ముస్తఫా పఠాన్, సంస్థ సభ్యులు సునీల్,అబ్దుల్లా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చలి నుండి దుప్పటి ఇచ్చి చలి భారీ నుండి అభాగ్యులను కాపాడేందుకు మేము సైతం

విశాలాంధ్ర- పీలేరు: చలి నుండి దుప్పటి ఇచ్చి చలి భారీ నుండి అభాగ్యులను కాపాడుదాం అనే నినాదంతో మేము సైతం వ్యవ స్థాపకులు షాహీన్ షా, బృందం పునుకున్నారు. చలితో అల్లాడు తున్న అభాగ్యులకు యాచకులకు బస్టాండ్‌లోని ప్రయాణీ కులకు, గుళ్ళ దగ్గర ఉన్న అభాగ్యులకు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ కోవిడ్ ఫైటర్స్ టీందుప్పట్ల (రగ్గుల) పంపిణీ కార్యక్రమం.. రాత్రి నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షైక్ షాహింషా, వైస్ ప్రెసిడెంట్ హసన్ భాష, ట్రెజరర్ షాజహాన్, సెక్రటరీ మోదిన్ భాష బజ్జు, జైంట్ సెక్రెటరీ కలకడ బాబు, వర్కింగ్ సెక్రటరీ రిజ్వాన్ , ప్రోగ్రామ్స్ ఇన్చార్జ ఆదిల్ ఖాన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుర్రంకొండలో హోరెత్తిన సంబరాలు

విశాలాంధ్ర- గుర్రంకొండ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మదనపల్లి జిల్లాతో పాటు పీలేరు రెవెన్యూ డివిజన్ చేస్తారని సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చినందుకు కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బాణ సంచాలు పేల్చి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలే పరమాదిగా పని చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు కూటమి శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువనాయకుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : వైసీపీ మండల యూత్ ఉపా ధ్యక్షుడు పాతకుంట కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను యువకులు ఘనంగా నిర్వ హించారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కేక్‌లు కట్ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజును నా మిత్రులు ఇంత ఘనంగా నిర్వ హించుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని వీరికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎన్ భాస్కర్‌రెడ్డి, చీర్ల సురేష్‌యాదవ్, నీలం శ్రీనివాసులు రెడ్డి, తుమ్మల నవనీశ్వర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, లక్ష్మణ్, రమేష్‌కుమార్ రెడ్డి, పండుభాయి, దిలీప్‌కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలకు గిట్టుబాటు ధర :ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-కడప రూరల్ : దువ్వూరు మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దువ్వూరు మండలంలో మొక్కజొన్న సాగు చేసిన రైతాంగం మొక్కజొన్న ను నూర్పిడి చేసుకుని అమ్మకానికి సిద్ధం చేసుకున్నప్పటికీ గిట్టుబాటు ధర లేదని పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావని వాపోయారు ఒకపక్క తుఫాను భయంతో ఆయన కాడికి అమ్ముకొనుటకు సిద్ధపడుతున్నారు. ఈ తరంలో ప్రభుత్వం ఆదుకునేందుకు రైతులకు గిట్టుబాటు అయ్యే ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి గింజలు తడవకుండా కప్పుకునేందుకు పట్టలు కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య,. జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, రైతు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-సంబేపల్లె: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వలక్ష్యమని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారంసంబేపల్లె మండలంలోని పీఎన్ కాలనీ గ్రామం నగరిలో అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్య క్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలై అభివృద్ధి పూర్తిగా స్థంభించి పోయింది. అని కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పునఃప్రారంభమై పరుగులు పెడుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి రూ. 20,000 రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఆగస్టు, నవంబర్ నెలల్లో రెండు విడతలుగా 14,000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ ఏడిఏ శ్రీలత, పకృతి వ్యవసాయ జిల్లా అధికారి వెంకట మోహన్, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్, టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాస్ నాయుడు, మాజీ సర్పంచ్ గోపాల్, సుబ్బరాజు యాదవ్, మట్టి వేణుగోపాల్ నాయుడు, పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ మొబైల్ షీల్డ్

- భారీగా సెల్‌ఫోన్ల రికవరీ
- రూ.కోటి 86లక్షల విలువైన 702రికవరీ
- మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప: 'ఆపరేషన్ మొబైల్ షీల్డ్' క్రింద, కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ మొబైల్ ఫోన్ రికవరీ ఆపరేషన్‌లో సఫలమయ్యారు. మంగళవారం 07వ విడతలో భాగంగా రూ.1,86,00,000 విలువైన 702మొబైల్స్ బాధితులకు తిరిగి అందజేత. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, మొత్తం 702మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడింది, వీటి విలువ సుమారు రూ.1,86,00,000. ఇప్పటి వరకు 07విడతల్లో మొత్తం రూ.11,06,00,000 విలువైన 5372మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి. 'ఆపరేషన్ మొబైల్ షీల్డ్' విజయవంతమైన ఆపరేషన్‌కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, జిపిఎస్ ట్రాకింగ్, ఐఎంఇఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ కారణమని జిల్లా సైబర్ క్రైమ్ టీం తెలిపింది. ఎస్పీ విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో 'మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఎంఎంటిఎస్ మొబైల్ ట్రాక్ చాట్బాట్ ద్వారా లేదా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్ల ఐఎంఇఐ ఆధారిత ట్రాకింగ్, డేటా అనలిటిక్స్ పద్ధతుల ద్వారా ఫోన్లు త్వరితగతిన రికవరీ చేశారు. మొబైల్ రికవరీ విషయంలో రాష్ట్ర స్థాయిలో కడప జిల్లా మంచి ప్రగతి సాధించినట్లు తెలిపారు.

సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన జడ్జి

విశాలాంధ్ర-కడప: పట్టణంలోని సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ మంగళవారం ఆకస్తికంగా తనిఖీ నిర్వహించారు. జైలలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను ఆయన పరామర్శించారు. అనంతరం ఖైదీలకు అందుతున్న న్యాయ సహాయం గురించి తెలుసుకొని వారికి ఎలాంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి ఆరోగ్య సమస్యలను, ఆహారాన్ని సరైన సమయంలో అందిస్తున్నారా పలు విషయాలను ఆరా తీశారు. ఖైదీలకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించి, న్యాయవాదులు లేని ఖైదీలకు ప్రభుత్వ న్యాయవాదులను నియమిస్తామని వారికి తెలియజేశారు. న్యాయవాది కాశీవిశ్వనాథ్, జైలు సూపరింటెండెంట్ ఇంతియాజ్, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-కడప: రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతుల పక్షపాతిగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బు నరసయ్య నాయుడు, వైస్ చైర్మన్ కర్ణాటక చెంగల్ రాయుడు అన్నారు. మంగళవారం రాజంపేట మండల కేంద్రంలోని ఊటుకూరు పంచాయతీలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పత్రాలను అందజేసి రైతులు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయాన్ని రైతులకు, ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆధారిత పంటలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట సాగులో రైతులు నష్టపోకుండా ఏ పంటకు ఎటువంటి ఎరువులు వాడాలనేది వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. తద్వారా రైతులు సాగు చేసే పంటల్లో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటారని భరోసానిచ్చారు.

జిల్లా సరోగసి కమిటీ సమావేశం

విశాలాంధ్ర-కడప: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం నాడు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు అధ్యక్షతన జిల్లా సరోగసీ కమిటీ సమావేశం జరిగింది కమిటీ సభ్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ డిఐఓ/ జిల్లా పిసిపిఎన్‌డిటి నోడల్ ఆఫీసర్, డాక్టర్ లక్ష్మీ షుశీల గైనకాలజిస్ట్ విభాగాధిపతి జిజిహెచ్, డాక్టర్ వంశీధర్ పీడియాట్రిషియన్ జిజిహెచ్, డాక్టర్ ప్రమోద గైనకాలజిస్ట్ మరియు డెమో బృందం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎఆర్‌టి చట్టం సరోగసీ చట్టం నియమాలు, నియంత్రణ గురించి చర్చించారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-మైలవరం: సైబర్ నేరాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని మైలవరం పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మైలవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మహిళల భద్రతపై అవగాహన నిర్వహించారు. శ్యామ్‌సుందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బాలికల రక్షణ, మహిళల భద్రతకు సంబంధించి ఫోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల మహిళా సిబ్బంది, స్టేషన్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో జరగబోయే ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మండలాధ్యక్షుడు జిట్టా వెంకటరమణ పిలుపునిచ్చారు. మండలంలో మంగళవారం కలిచర్ల ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరూ పాల్గొని జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ గతంలో జరిగిన కార్యక్రమాలను పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-మైలవరం: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైసీపీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. రామసుబ్బారెడ్డిని నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించడంతో నియోజకవర్గంలోని కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాలకు సంబంధించి పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్సీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి నారపు రెడ్డి మోహన్ రెడ్డి, పెద్దముడియం మండల పరిశీలకులు చిన్న కొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా నేత మోహన్ రెడ్డి చిన్న కొమెర్ల సర్పంచ్ జగదీశ్వర రెడ్డి, బిసి నేత రామాంజనేయ యాదవ్, దోడియం కిషోర్ కుమార్ రెడ్డి సుబ్బనరసయ్య, వద్దిరాల, బెస్తావేముల సోషల్ మీడియా ప్రతినిధి ఓబుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి మంగళవారం నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ఉదయం జరిగిన మొదటి పర్యటనలో భాగంగా 37వ డివిజన్ అయిన అల్మాస్‌పేట ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్, అక్కడ చెత్త, కుప్పలు పేరుకుపోయిన పాయింట్లను గమనించి సంబంధిత సానిటేషన్ సెక్రటరీలకు వెంటనే శుభ్రపరిచేలా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 21వ డివిజన్ పరిధిలోని ఎస్‌వీ డిగ్రీ కాలేజీకి వెళ్లే వంతెన క్రింద పందులు తిరుగుతూ చెదనం సృష్టిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న పరిస్థితిని గమనించారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకునేందుకు ఇంజనీరింగ్, సానిటేషన్ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-రాయచోటి: మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలోని ఎగువ అబ్బవరంవాండ్లపల్లె కస్పా యందు సుమారు 10రోజులుగా తాగునీటి పంప్ రిపేరు వల్ల తాగునీటి సమస్యతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ కమీషనర్ కు కౌన్సిలర్ డా.పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి కోరారు. ఈ ప్రాంతంలో అధికంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు కూడా అధికంగా ఉన్నాయని తెలిపారు. రాయుడు కాలనీ నీటి ట్యాంక్ నుండి పైపు లైన్ పాడైపోయిందని, అలాగే కంచాలమ్మ గండి చెరువు నుండి ఈ ప్రాంతానికి నీటిని అందించే పంపు సెట్ చెడిపోవడం వల్ల ప్రజలు తీవ్ర త్రాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ ప్రాంత త్రాగునీటి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మదన మోహన్ రెడ్డి కోరగా స్పందించిన మున్సిపల్ కమీషనర్ త్వరితగతిన మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్యను తీర్చాలని ఈఈని ఆదేశించారు.

స్థలం కబ్జా గురించి నిరూపించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప పాత బస్టాండ్‌లో యాదాల పిచ్చమ్మ ట్రస్ట్‌కు సంబంధించిన స్థలం కబ్జా గురించి వైసీపీ నాయకులు మంగళవారం ధర్నా చేయడం సిగ్గుచేటని టిడిపి నాయకులు బాలకృష్ణారెడ్డి సుబ్బారెడ్డిలు అన్నారు. మంగళవారం వారి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవదాయ శాఖ అనుమతులతో ఈ స్థలం కోసం పేపర్లలో ప్రకటనలు ఇచ్చారు. ఆన్లైన్లో వేలం పాల్గొన విధంగా అవకాశం కల్పించారు. ఎక్కడి నుంచి అయినా సరే వేలంలో పాల్గొనే సౌకర్యం కల్పించారు. అందులో నిబంధనలకు అనుగుణంగానే వేలం పాటలో పాల్గొని ఎక్కువ దరకు స్థలాన్ని దక్కించుకుని, అనుమతి కోసము 12లక్షల 14వేల రూపాయలు కార్పొరేషన్ చెల్లించామన్నారు. నెలకు బాడుగ లక్ష 15000 చెల్లించాలి ఐదు లక్షలు అడ్వాన్స్ ఇచ్చాము. 30లక్షలకు బ్యాంకు షూరిటీ ఇచ్చాం దీనిపైన కొంతమంది కోర్టుకు వెళ్లారు. కోర్ట్ ఆర్డర్ కూడా మాకు అనుకూలంగా వచ్చిందన్నారు. ఇదే టెండరు మీకు ఇస్తాను అన్ని అనుమతులతో మీరు రండి మీరు అభివృద్ధి చేయండి, దమ్ముంటే రాగలరా అంటూ ఆయన వైసిపి నాయకులకు ఛాలెంజ్ విసిరారు. కార్పొరేటర్ల సూర్యనారాయణ, కిషోర్, రాజాశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

టైపిస్ట్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: సుండుపల్లి మండలంలో అక్రమంగా పొసెషన్ సర్టిఫికెట్లను జారీ చేసిన టైపిస్ట్ ప్రశాంత్ నాయక్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మంగళవారం సస్పెండ్ చేశారు. సదరు టైపిస్టు అక్రమంగా జారీ చేసిన 27 పొసెషన్ సర్టిఫికెట్లను, 04 రిజిస్ట్రేషన్‌లను ఈ రద్దు చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సుండుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తున్న ప్రశాంత్ నాయక్ తాసిల్దార్ అనుమతి లేకుండా తాసిల్దార్ యొక్క డిజిటల్ కి దుర్వినియోగానికి పాల్పడిన ఘటనను సదరు తాసిల్దార్ తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. అనంతరం ఈ అంశంపై విచారణకు రాజంపేట సబ్ కలెక్టర్ కలెక్టర్‌ను సభ్యురాలిగా వన్ మ్యాన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అంశంపై విచారణ చేపట్టిన సబ్ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన ఇచ్చిన నివేదిక ఆధారంగా టైపిస్ట్ ప్రశాంత్ నాయక్ డిజిటల్ కి దుర్వినియోగానికి పాల్పడ్డారని ధ్రువీకరించబడిందని, సదరు టైపిస్ట్‌ను వెంటనే సస్పెండ్ చేయడం జరిగిందని, అక్రమంగా జారీ చేసిన 27పొసెషన్ సర్టిఫికెట్లను రద్దు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా జరిగిన నాలుగు రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై పోలీసుల విచారణ వేగంగా జరుగుతోందని అతి త్వరలో టైపిస్టు ప్రశాంత్ నాయక్, అతనికి సహకరించిన వారందరిపై క్రిమినల్ చర్యలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. సుండుపల్లి తాసిల్దార్ మహబూబ్ చాంద్ మాట్లాడుతూ తమ కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్టు ప్రశాంత్ నాయక్ వీఆర్వో, ఆర్ఐల లాగిన్‌లో ఏ విధమైన విచారణ నివేదిక లేకుండా, తాసిల్దార్ వారి అనుమతి లేకుండా, తాసిల్దారు యొక్క డిజిటల్ కీని వినియోగించుకొని పొసెషన్ సర్టిఫికెట్లను అక్రమంగా జారీ చేశారని పేర్కొన్నారు. దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిన వెంటనే కలెక్టర్‌కి ఈ అంశంపై నివేదికను ఇవ్వడం జరిగిందని, వెంటనే టైపిస్టు ప్రశాంత్ నాయక్ పై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

విశ్రాంతి ఉద్యోగి మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని బలిజవీధికి చెందిన ఎపిఎండిసి రిటైర్డ్ ఉద్యోగి నార్జాల గురుప్రసాద్ ఆకస్మిక మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కోడూరు మాజీఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్ వెళ్లి గురుప్రసాద్ మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతునికి సంతాపం వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

రైతన్న సేవలో కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని జి.రెడ్డివారిపల్లె పంచాయతీలో రెండవ రోజు రైతన్న సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు విడుదలైన సందర్భంగా ప్రతి పల్లిలో ప్రతి రైతును కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్ని పథకాల అమలు చేశారని ప్రతి రైతుకు అండగా నిలబడిందని రైతులకు వివరించడం జరిగినది. రాజంపేట టిడిపి అధికారి ప్రతినిధి సోంపల్లి కిరణ్ కుమార్ నాయుడు, గ్రామ అధ్యక్షులు రెడ్డయ్య నాయుడు, బూత్ కన్వీనర్ నాగరాజ, నాగార్జున, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజేష్, వెటర్నరీ డాక్టర్ బాల గంగాధర్ తిలక్, గ్రామ వీఆర్వో వెంకట నరసింహులు, రైతులు పాల్గొన్నారు.